క్లుప్తంగా

వైభవంగా వారకల్యాణం

చిల్పూరు: శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు స్వామివారికి వార కల్యాణం వైభవంగా నిర్వహించారు. హనుమకొండకు చెందిన కనపర్తి అరుణ–సత్యనారాయణరావు దంపతులు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, కుంచాల సంపత్‌రాజు, వేల్పుల గట్టయ్య, జంగిటి కుమార్, శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పేర ప్రత్యేక పూజలు

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విజయవంతంగా కొనసాగాలని కోరుతూ సీఎం కేసీఆర్ పేర అర్చన, ప్రత్యేక పూజలను చిల్పూరు సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ శనివారం బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో చేయించారు.

ఆలయానికి విరాళం



తరిగొప్పుల: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి పద్మశాలీ కుల సంఘం తరఫున రూ.33,500 అందించారు. శనివారం సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి సమక్షంలో అందించారు. పద్మశాలీ గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ చిన్న యాదయ్య, ఉపాధ్యక్షుడు తలకొక్కుల రవి, నాయకులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

కొడకండ్ల: కొడకండ్ల, రామవరం గ్రామాల్లో లబ్ధిదారులకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. పేదింటి ఆడ పిల్లల పెళ్లిళ్లకు సీఎం కేసీఆర్ మేనమామగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా సాయం చేస్తున్నాడని మార్కెట్ చైర్మన్ రాము, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీలు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు మధుసూదన్, శిరీష, విజయలక్ష్మీ, మణేమ్మ, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, సోమరాములు, ఆసిఫ్, సతీష్ పాల్గొన్నారు.

పేపర్ బ్యాగులను వినియోగించండి



జనగామ: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి, పేపర్ బ్యాగులను వినియోగించాలని కోరుతూ పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థులు శనివారం ప్రదర్శన నిర్వహించారు. ఒకటి నుంచి 5 తరగతుల విద్యార్థులు పేపర బ్యాగులపై అవగాహన కలిగిస్తే, 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని వివరించారు. ప్రిన్సిపాల్ మరియా జోసెఫ్ పాల్గొన్నారు.

గణేశ్ మండపాలకు విద్యుత్ అనుమతి తప్పనిసరి

పాలకుర్తి టౌన్: గణేశ్ మండపాలకు విద్యుత్ సరఫరా చేసేందుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ కిలోవాట్ లోడ్‌కు రూ.1,560 నుంచి 1.5 కిలో వాట్స్ రూ.2,300, 1.5 నుంచి 2 కిలో వాట్స్ రూ.3,020, రెండు కిలో వాట్స్ పైన రూ.3,020 తోపాటు రూ. 1,560 డీడీ చెల్లించాలన్నారు. పది రోజుల వరకే ఈ డీడీ వర్తిస్తుందన్నారు. డీఈ హూస్సేన్‌నాయక్, ఏడీఏ సత్యనారాయణ,ఏఈ ఆవిరినేని రణదీర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: వినాయక చవితి పండుగకు నిర్మించే గణేశ్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై కంకల సతీష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో మైక్‌లు పెట్టి చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగించొద్దన్నారు.

పరామర్శ



బచ్చన్నపేట: కొడవటూర్‌లో రిటైర్డ్ ఉపాధ్యాయుడు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ శాడగొండ నర్సిరెడ్డి తల్లి లక్ష్మి మృతి చెందింది. కాగా, శనివారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియల్లో పాడె మోశారు. సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

బచ్చన్నపేట: గ్రామాల్లో అందరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని ఆలింపూర్ సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఈజీఎస్ కూలీలతో మొక్కలను నాటించారు. టీఏ కరుణాకర్, కార్యదర్శి రేవతి పాల్గొన్నారు.

తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు తిరుగులేదు

● మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల/పాలకుర్తి: తెలంగాణలో కేసీఆర్ చేపట్టిన ప్రజారంజకమైన అభివృద్ధి పథకాలతో బీఆర్‌ఎస్‌కు ప్రజాదరణలో తిరుగులేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం దేవరుప్పుల మండలం పెద్దమడూరుకు చెందిన కాంగ్రెస్, బీజేపీ, వైఎస్‌ఆర్‌టీపీ కార్యకర్తలు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యాన పర్వతగిరిలో.. అలాగే పాలకుర్తిలో బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన యాదవ సంఘం ముఖ్య నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ.. యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. పార్టీలో చేరిన వారిలో బోరెం నరేందర్‌రెడ్డి, ఆకవరం రాజు, ఒగ్గు మల్లేష్, కర్రె వీరేష్, గోడిశాలశివ, గోకారపు బాబు, నాగెల్ల సంపత్, మునిగె శోభన్, గనుపాక వినోద్, వినయ్, శ్రీకాంత్, రమేష్, ఉమేష్, మల్లేష్, సతీష్, వీరస్వామి, రమేష్ ఉన్నారు.



దేవరుప్పుల : పార్టీలో చేరినవారితో మంత్రి

ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు తీగల దయాకర్, బస్వ మల్లేష్, చింత రవి, కోతి ప్రవీణ్, నల్ల ఉమేష్, పెద్దారెడ్డి, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ తీగల సత్తయ్య, ఎంపీటీసీ గిరితో పాటు సలేంద్ర శ్రీనివాస్, బెల్లి యుగేందర్, జిట్టబోయిన యాకయ్య, చిలువేరు సంపత్, చిలువేరు గట్టయ్య, కత్తుల యాకయ్య, కొంగరి ఐలోని, కుమార్, సంతోష్ పాల్గొన్నారు.



పాలకుర్తి : మంత్రితో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు

మంత్రి గెలుపునకు కృషి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు కృషి చేస్తామని పాలకుర్తి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తెలిపారు. శనివారం మంత్రి నివాసంలో ఆయనను వారు కలిసి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మంత్రికి తమ మద్దతు ఉంటుందని అన్నారు.

ఐటీఐ కోర్సులతో ఉపాధి అవకాశాలు

● రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పి.నర్సయ్య

జనగామ రూరల్: ఐటీఐ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఉపాధి, శిక్షణ శాఖ హైదరాబాద్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పి. నర్సయ్య తెలిపారు. పట్టణంలోని ఐటీఐ స్నాతకోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ ఐటీఐ కళాశాలల్లో 2021–23 సంవత్సరం చదివిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ పిల్లలమర్రి వెంకటేశం అధ్యక్షతన సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రైవేట్ ఐటీఐల యాజమాన్య సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.గణేష్, జిల్లా కన్వీనర్ శ్రీహరికృష్ణ, డైరెక్టర్లు గంభీర్ రెడ్డి, వి.లక్ష్మీరెడ్డి, కవిత, విజయలక్ష్మి, సోమశంకర్ సిబ్బంది మీనా, అరుణ, ఉమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులతో ఐటీఐల బాధ్యులు

వాటర్ ఫౌంటేయిన్‌లో జలకాలు

జిల్లా కేంద్రం ఆర్టీసీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వాటర్ ఫౌంటేయిన్‌లో శనివారం ఓ వ్యక్తి జలకాలాడుతూ ఎంజాయ్ చేశాడు. అందులో స్విమ్మింగ్ చేస్తూ.. అటుగా వెళ్లే వారికి ఇబ్బంది కలిగించడంతో పోలీసులు సదరు వ్యక్తిని హెచ్చరించి బయటకు పంపించారు.

– జనగామ



ఫౌంటేయిన్‌లో జలకాలుడుతున్న వ్యక్తి

జీపీ సిబ్బందిని మోసం చేస్తే గుణపాఠం తప్పదు

● జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు

జఫర్‌గఢ్: గ్రామ పంచాయతీ సిబ్బందిని మోసం చేస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని జిల్లా జేఏసీ చైర్మన్ రాపర్తి రాజు హెచ్చరించారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జీపీ కార్మికులు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడితే డిమాండ్లను పరిష్కరిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వం హామీ ఇచ్చి నెల రోజులు గడిచినా అమలుకు నోచుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా స్పందించి డిమాండ్లను నెరవేర్చాలని, లేని పక్షంలో ఈ నెల 21 నుంచి మళ్లీ సమ్మె చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, ఠాకూర్ వివేక్‌సింగ్, మల్లేశం, బిక్షపతి, సారంగం, సోమయ్య, సులోచన, లక్ష్మి, ప్రభ తదితరులు పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం ఇస్తున్న రాపర్తి రాజు

బస్ షెల్టర్ నిర్మించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద బస్‌షెల్టర్‌ను నిర్మించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవతో పనిచేయాలని ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్ కోరారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోనే రైల్వేస్టేషన్ ఉందని, అదేవిధంగా మార్కెట్ వద్ద బస్ షెల్టర్‌ను నిర్మిస్తే రైతులతో పాటు హమాలీలు, దడువాయిలు, మహిళా రైతులు, వృద్ధ రైతులకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ విషయమై ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, మార్కెట్ వద్ద బస్‌షెల్టర్‌ను నిర్మిస్తే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు.

రోడ్డు విస్తరణ.. పార్కింగ్‌కు ఆక్రమణ



హోటల్ ఎదురుగా రోడ్డు విస్తరణ ప్రదేశంలో, రోడ్డుపైన పార్క్ చేసిన వాహనాలు

జనగామ: పట్టణంలో ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్డు విస్తరణ పనులు చేపడితే.. పార్కింగ్‌కు ఆక్రమణగా మారిపోయింది. పట్టణంలోని హైదరాబాద్ రోడ్డున ఉన్న హోటళ్లు, ఇతర వ్యాపార సముదాయాల వద్దకు వచ్చే కస్టమర్లు ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు వాహనాలను వెడల్పు చేసిన రోడ్డు స్థలంతో పాటు రోడ్డుపైకి ఎక్కిస్తున్నారు. ట్రాఫిక్ ఎస్సై వచ్చినప్పటికీ పరిస్థితి ఇలాగే కొనసాగుతుండడంతో పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్న తప్పు జరిగితే చలాన్ వేసే పోలీసులు ఇక్కడ మాత్రం చూసీచూడనట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలి

● ఎన్‌ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు రమేశ్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి(ఎన్‌ఎంఆర్‌పీఎస్) జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎస్.రమేష్‌కుమార్ అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎన్‌ఎంఆర్‌పీఎస్ నాయకులు శనివారం హనుమకొండలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసి కోరారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌తోపాటు రాష్ట్ర కార్యదర్శి తాటికాయల చిరంజీవి, ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదెపాక నాగరాజు మాట్లాడారు.కార్యక్రమంలో నాయకులు మోదుగుల లాజర్, బొక్కల వెంకటస్వామి, బైండ్ల యాదయ్య, జేరుపోతుల విల్సన్, సోమారపు ఐలయ్య, గద్దల కుమార్, శోభన్‌బాబు, ఈరెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



కడియంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

భూమి పూజ

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహకారంతో చేపట్టిన వేదిక నిర్మాణ పనులకు స్థల దాత బజ్జూరి కృష్ణమూర్తి, స్థానిక ఎస్సై మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరాజు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్థల దాత కృష్ణమూర్తి, కళాశాల నుంచి నూతనంగా రెగ్యూలర్ అయిన అధ్యాపకుల సహకారంతో కళాశాల ఆవరణలో స్టేజిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి, ఉప సర్పంచ్ లత యాదగిరి, భిక్షపతి, రాజేశ్వర్, రాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● జిల్లా విద్యాధికారి రాము

జనగామ రూరల్: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా విద్యాధికారి కె.రాము పేర్కొన్నారు. 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వికాస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో వివిధ పాఠశాలల విద్యార్థులచేత 80 రకాల ప్రాజెక్టులతో శనివారం సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను తయారు చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. అనంతరం ప్రాజెక్టుల ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన కస్తూర్బా జఫర్‌గఢ్, జనగామ ఏకశిల ఉన్నత పాఠశాల, గీతాంజలి హైస్కూల్, సింగరాజుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి గౌసీయాబేగం, నవీన్, హరిప్రసాద్, శ్రీనివాస్, నర్సింహరావు, తోట రాజు, రమేష్, శ్రీధర్, రామరాజు పాల్గొన్నారు.



విజేతలను సన్మానిస్తున్న డీఈఓ రాము

రాచరిక పాలనకు బలైంది కమ్యూనిస్టులే

నర్మెట: నిజాం నిరంకుశ దొరల రాచరిక పాలనకు 4వేల మంది కమ్యూనిస్టులు బలై ప్రాణత్యాగాలు చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి బెల్లకొండ మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని హన్మంతాపూర్‌లో అమరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జనగామలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే బహిరంగ సభకు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. కృష్ణమూర్తి, చందూనాయక్, రామస్వామి, సందీప్ పాల్గొన్నారు.

రఘునాథపల్లి: జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 17న నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అశ్వరావుపల్లిలో సాయుధ పోరాట యోధులను స్మరించుకుంటూ పార్టీ నాయకులతో కలిసి సీపీఎం జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం గ్రామ కార్యదర్శి పొదల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగరాజు మాట్లాడారు.

జనగామ రూరల్: తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. పట్టణంలోని ఆకులపెంటయ్య విగ్రహం వద్ద ఆయన నివాళులర్పించి మాట్లాడారు.

ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి సమాజం

దేవరుప్పుల: ఆధ్యాత్మిక చింతనతోనే శాంతి సమాజం తయారవుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్ గార్డెన్‌లో పాలకుర్తి, దేవరుప్పుల , కొడకండ్ల మండలాల గణేశ్ యూత్ అసోసియేషన్లకు ఆయన వినాయక ఉత్సవ భారీ విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి, తిరుపతి నాయక్, సాయి, గణేష్, రమేష్, రాజోజు నరసింహచారి, రామారావు, మహేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను చైతన్యం చేయాలి

లింగాలఘణపురం: ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా నేటి యువత ఓటర్లను చైతన్యం చేయాలని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ కోరారు. శనివారం మండలంలోని నెల్లుట్ల శ్రీనివాసనగర్ కాలనీలోని శ్రీగాయత్రి డిగ్రీ కళాశాలలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'మేలుకో ఏలుకో.. ఓటు విలువ తెలుసుకో' అనే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవడం, వంద శాతం ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా ఎలాంటి కులమత విబేధాలకు తావులేకుండా మద్యం, డబ్బులకు అమ్ముకోకుండా ఉండేందుకు నేటి యువత ఓటర్లను చైతన్యం చేయాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాదిక్ అలీ

సంక్షిప్త సమాచారం

తుక్కుగూడ సభను విజయవంతం చేయండి

జనగామ: హైదరాబాద్ తుక్కుగూడలో నేడు (ఆదివారం) కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన విజయభేరి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా ప్రతినిధి బక్క శ్రీనివాస్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

దేవరుప్పుల: మరో నైజాం చేతిలో నుంచి తెలంగాణ విముక్తి పొందేందుకు దోహదపడే హైదరాబాద్ తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరీని విజయవంతం చేయాలని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణనాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన పలు గ్రామాల యువతను కదిలించేందుకు పర్యటించి మాట్లాడారు.

19న ఓటరు నమోదుకు చివరి గడువు

రఘునాథపల్లి: 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు నమోదు చేసుకునేందుకు ఈ నెల 19 చివరి గడువని తహసీల్దార్ యుగేందర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఫారం 6లో ఓటరు నమోదు, ఫారం 7, 8లలో ఓటరు సవరణలు, తొలగింపులు చేసుకోవాలన్నారు.

ఏపీఎంగా నాగేశ్వర్ రావు

బచ్చన్నపేట: మండల ఐకేపీ ఏపీఎంగా నాగేశ్వర్ రావు శనివారం పదవీ బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ విధులను నిర్వర్తించిన మురహరి హెడ్ ఆఫీస్‌కు బదిలీ కాగా నర్మెట మండలంలో పనిచేస్తున్న నాగేశ్వర్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి పాటుపడుతానని తెలిపారు.

శివకుమార్‌ను కలిసిన ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: హైదరాబాదులో సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరైన కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఉప ముఖ్య మంత్రి డి.కె.శివకుమార్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన దేవన్న

స్టేషన్‌ఘన్‌పూర్: బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఇటీవల నియమితులైన ఆకారపు దేవన్న శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

30న కిసాన్ మోర్చా జిల్లా సదస్సు

జఫర్‌గఢ్: ఈ నెల 30న జిల్లా కేంద్రంలో జరగనున్న సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందునాయక్ కోరారు. మండల కేంద్రంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు పిన్నింటి సమ్మయ్య అధ్యక్షతన రైతు సంఘం మండల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి నక్క యాకయ్య, వడ్లకొండ రాజు పాల్గొన్నారు.

అవాస్తవ చేరికలు తగవు

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఆధిపత్యరాజకీయం కోసం ప్రతిపక్షాల పార్టీల నుంచి అవాస్తవ చేరికలు తగవని వైఎస్సార్‌టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి విమర్శించారు. శనివారం మంత్రి దయాకర్‌రావు సమక్షంలో తమ పార్టీ కార్యకర్తలు చేరినట్లు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.

నోట్‌బుక్స్ పంపిణీ

జనగామ రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో అరుష్‌రెడ్డి, వేదకృష్ణరెడ్డిల పుట్టిన రోజు సందర్భంగా శనివారం పట్టణంలోని వర్దన్ ఆశ్రమంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. శ్రీరాం శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవం

సాక్షి, నెట్‌వర్క్: జిల్లాలోని పలు మండలాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు పోషకాహారం, చిరుధాన్యాలపై ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణకు పాటుపడాలి

జనగామ రూరల్: పర్యావరణాన్ని రక్షించే ఓజోన్ పొర క్షీణించకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రవిప్రసాద్ అన్నారు. శనివారం ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిప్రసాద్ మాట్లాడారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

జనగామ రూరల్/రఘునాథపల్లి/నర్మెట/తరిగొప్పుల/బచ్చన్నపేట : ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈనెల 18 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు మండలాల్లో చేపట్టిన దీక్షలు శనివారం కొనసాగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చే వరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. కాగా, పలు పార్టీల నాయకులు దీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. దీక్షలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ, సీపీఎం జిల్లా నాయకులు పొదల నాగరాజు, నీర్మాల భాస్కర్, చుంచు రాజు పాల్గొన్నారు.

నియామకం

రఘునాథపల్లి: నిడిగొండకు చెందిన కొమ్మగళ్ల కృష్ణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య శనివారం పేర్కొన్నారు. నూతన జిల్లా ప్రధాన కార్యదర్శికి పలువురు భవన నిర్మాణ రంగాల కార్మికులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నివాళి



రఘునాథపల్లి: మండలంలోని కోమళ్లకు చెందిన రిటైర్డ్ బీఎస్‌ఎన్‌ఎల్ డీఈ, హైకోర్టు న్యాయవాది, బీఆర్‌ఎస్ నేత బొల్లపల్లి పెద్దోల్ల వెంకటస్వామి డెంగీ జ్వరంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిన విషయం విదితమే. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజయ్య శనివారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి కోమళ్లకు చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు నివాళులర్పించారు.

పరామర్శ

జఫర్‌గఢ్: షాపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు ముచ్చ పెద్ద సోమిరెడ్డి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శనివారం పార్టీ బృందంతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎన్నిక

పాలకుర్తి: భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఘణపురం సురేష్, గౌరవాధ్యక్షుడిగా మామిండ్ల సోమయ్య, ఉపాధ్యక్షుడిగా మోత్కుపల్లి, విజయ్, కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా ప్యారపు సోమయ్య ఎన్నికయ్యారు.

కాంగ్రెస్ కమిటీ..

కొడకండ్ల: మండలంలోని పెద్దబాయితండా కాంగ్రెస్ కమిటీని శనివారం ఎన్నిక చేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ తెలిపారు. అధ్యక్షుడిగా వాంకుడోత్ భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా బాలు, ప్రధాన కార్యదర్శిగా భాష, కోశాధికారిగా సురేందర్, మహిళ అధ్యక్షురాలిగా కౌసల్య, కిసాన్ సెల్ అధ్యక్షునిగా పంజాలు ఎన్నికైనారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన స్నేహితురాలి కుటుంబానికి పూర్వ విద్యార్థులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన ఎలకంటి రజని 6వ తరగతి వరకు చదివింది. ఇటీవల ఆమె భర్త మృతి చెందడంతో పూర్వ విద్యార్థులు లాయర్ మారపాక రమేష్ ఆధ్వర్యంలో స్నేహితులు ఆర్థికసాయం అందజేసి అండగా ఉంటామన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండల కేంద్రంలో దేవరకొండ కిష్టయ్య మృతి చెందగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కక్కెర్ల మమత, హరీష్, చెన్నయ్య, సిద్దులు, వేణుగోపాల్, వెంకటయ్య పాల్గొన్నారు.

మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్న యువత

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా దేశ ప్రధాని మోదీ నాయకత్వాన్ని యువత బలపరుస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కొడకండ్ల మండలం పెద్దబాయితండాకు చెందిన పలుపార్టీల యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేయాలి



పాలకుర్తి: సమాజంలో పేదలకు సాయం చేయాలని రవీంద్ర, డాక్టర్ భిక్షపతి అన్నారు. శుక్రవారం మండలంలోని వావిలాలలో ఇల్లు లేని నిరుపేదకు సొంత ఇల్లు నిర్మించిన మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్ కృషి అభినందనీయమని అన్నారు. గ్రామంలో ఇల్లు లేని వితంతువు చిప్పల సోమక్కకు రవీందర్ ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. దుస్తులు పెట్టి ఆమె మనవడితో గృహప్రవేశం చేసినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని స్థానిక మోడల్ కాలనీతో పాటు మండలంలోని రాఘవాపూర్, మీదికొండ ఫీడర్లలో విద్యుత్ మరమ్మతుల్లో భాగంగా ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ పులి చంద్రమోహన్ శనివారం ప్రకటనలో తెలిపారు. విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వాల్‌రైటింగ్ తుడిపివేసే దుశ్చర్య తగదు

దేవరుప్పుల: ప్రజావ్యతిరేకులను కూడగట్టుకున్న అధికార పార్టీ ప్రతిపక్షాల వాల్‌రైటింగ్‌లను కనుమరుగు చేసే దుశ్చర్యలు తగవని ఓయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యుడు ఇప్ప పృథ్వీరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ మల్లారెడ్డి విమర్శించారు. శనివారం సింగరాజుపల్లి ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ నియోజవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి నాయకత్వాన్ని బలపర్చే వాల్‌రైటింగ్‌లను పలుచోట్ల తుడిపివేసిన విషయమై పోలీస్‌స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు.

మత్స్యకారులకు ప్రభుత్వం పెద్దపీట

జనగామ రూరల్: మత్స్యకారులు సమాజంలో ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం పెద్దపీట వేసి ఆదుకుంటుందని మత్స్యసొసైటీ మండల అధ్యక్షుడు నిమ్మల స్వామి అన్నారు. శనివారం మండలంలోని శామీర్‌పేట చెరువులో చేపల పిల్లలను ఆయన వదిలారు.

కడియంను కలిసిన ఎంపీపీ

చిల్పూరు: మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి హామీ ఇచ్చినట్లు ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు తెలిపారు. శనివారం హనుమకొండలో కడియంను ఆయన నివాసంలో ఎంపీపీ దంపతులతో పాటు మల్కాపూర్, కృష్ణాజీగూడెం ఎంపీటీసీలు మునిపల్లి సుధాకర్, సాదం నర్సింహులు, బీఆర్‌ఎస్ నాయకుడు పొన్నం శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు.

వంటపాత్రల బహూకరణ

కొడకండ్ల: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసేందు కోసం అవసరమైన వంట పాత్రలను శనివారం ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ అందె యాకయ్య బహూకరించారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఛాగల్లు జెడ్పీఎస్‌ఎస్ ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అంజిరెడ్డి అన్నారు. మండలంలో ఛాగల్లు జెడ్పీఎస్‌ఎస్‌లో డ్రాయింగ్ ఉపాధ్యాయురాలు దేవేందర్‌కౌర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీపై అవగాహన కల్పించి విద్యార్థులచే మట్టి విగ్రహాలను తయారు చేయించారు. అనంతరం విద్యార్థులను మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.